చోరీలకు చిరునామాగా వీవీ పాలెం

తాళం వేసిన ఇళ్లనే టార్గెట్‌గా చేస్తూ దొంగతనాలు

ఇటీవలి కాలంలోనే వరుసగా నాలుగు ఇళ్లల్లో చోరీ

నగదు, విలువైన పత్రాలు, సెల్‌ఫోన్ల అపహరణ

రఘునాథపాలెం, జూన్ 6: రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెం గ్రామం చోరీలకు చిరునామాగా మారినట్లుయింది. ప్రతి రోజూ అర్ధరాత్రి 12 నుంచి ఒంటి మధ్యలో పోలీసులు పెట్రోలింగ్ చేసి వెళ్లాక చోరులు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పలువురు బాధితులు చెబుతున్నారు. కాగా, ఆ దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్న చోట వాటిని ముందుగానే ధ్వంసం చేస్తున్నారు. కనీసం తమ ఆనవాళ్లు కూడా లభించకుండా జాగ్రత్తలు తీసుకుంటూ చోరీలకు పాల్పడి పారిపోతుండడం గమనార్హం. ఇటీవలి కాలంలోనే గ్రామంలో వరుసగా నాలుగు దొంగతనాలు చోటు చేసుకున్నాయంటే చోరుల ఆగడాలు ఏవిధంగా ఉన్నాయే అర్థం చేసుకోవచ్చు. ఇదే గ్రామానికి చెందిన చంద్ర భాస్కర్‌రావు ఇంట్లోకి చొరబడిన చోరులు రూ.30 వేల నగదు, విలువైన పత్రాలను ఎత్తుకెళ్లారు. అర్ధరాత్రి ఒకటిన్నర సమయంలో దమ్మాలపాటి రామారావు ఇంటి తలుపులు పగులగొట్టేందుకు ప్రయత్నించారు. అతడి కుటుంబ సభ్యులు లోపలే ఉండి కేకలు వేయడంతో గోడదూకి బయటకు వచ్చారు. ఇంటి యజమాని కూడా కర్ర తీసుకొని బయటకు రావడంతో మూడు బైకులపై పారిపోయారు. అదే గ్రామంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న ధనుంజయ్ కిరాణం షాపులో కూడా చోరీకి పాల్పడ్డారు. రూ.12 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ అపహరించారు. ఇంకా పలువురి ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు.

వేడుకలకు వేళాయె!

గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సిద్ధమైన మధిర జీజేసీ

54 ఏళ్ల తర్వాత కలుసుకోనున్న పూర్వ విద్యార్థులు

ముస్తాబైన మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల

మధిర, జూన్ 6 : గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు సర్వం సిద్ధం చే స్తున్నారు. మధిర పట్టణంలో 1970-2025 మధ్య కాలంలో జూనియర్ కళాశాలలో 11,496 మంది విద్యార్థులు వివిధ గ్రూపులలో విద్యనభ్యసించారు. వేలాది మంది సైన్స్, ఆర్ట్స్, కామర్స్, ఒకేషనల్ కోర్సులను పూర్తి చేశారు. ఆయా కాలంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ కళాశాలలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించేందుకు పూనుకున్నారు. ఆదివారం 55వ వసంతంలోకి కళాశాల అడుగుపెడుతున్న సందర్భంలో పూర్వ విద్యార్థులు తమకు బోధించిన అధ్యాపకులను కలుసుకునేందుకు వేడుకల ద్వారా సిద్ధమవుతున్నారు. కళాశాల మాజీ ప్రధాన ఆచార్యులు కర్నాటి రామ్మోహన్‌రావు నేతృత్వంలో 75 మంది పూర్వ విద్యార్థులు కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులకు కళాశాల వెబ్‌సైట్, యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల ద్వారా ఇప్పటికే ఆహ్వానాలు పంపించారు. కళాశాల ప్రారంభం నుంచి ఇప్పటివరకు పని చేసిన, పని చేస్తున్న అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు, సిబ్బందిని గౌరవించుకోనున్నారు. ఉత్సవాలకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా రంగిశెట్టి కోటేశ్వరరావు, బెజవాడ రవిబాబు, శీల వెంకటరెడ్డి, కల్యాణం వెంకటేశ్వరరావు, అద్దంకి విప్లవకుమార్, మల్లాది వాసు, మిరియాల రమణ గుప్తా, మొవ్వ మురళి, మంకెన నాగేశ్వరరావుతోపాటు పూర్వ విద్యార్థులు వ్యవహరిస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మత్తి సావిత్రి, భర్త : క్రిష్ణయ్య, వయస్సు : 62 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం :** వెన్నపల్లి గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, వెన్నపల్లి గ్రామ పంచాయితీ, వెన్నపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 3/ఆ/1/1 దాఖలా య.0-16 కుంటల మింజామలె విస్తీర్ణం. 290-4 చ॥గజములకు సమానమగు 243.93 చ.మీ.లు, **డాక్యుమెంట్ నెం. 161/2019** గల గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** అలవాల నారాయణ గారి స్థలం, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** అలవాల నారాయణ గారి స్థలము, **దక్షిణం :** ఈ రోజున క్రయం పొందిన మత్తి నాగేశ్వరరావు గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

'డ్రోన్, ఈవీ మెకానిజం'పై ఉచిత శిక్షణ

రఘునాథపాలెం, జూన్ 6: ఖమ్మం నగరం టేకులపల్లి మహిళా ప్రాంగణంలో డ్రోన్, ఈవీ వెహికిల్ మెకానిజంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత తెలిపారు. శుక్రవారం వినూత్నమైన శిక్షణల గురించి విలేకరుల సమావేశంలో వివరించారు. ఐటీఐ పూర్తి చేసి మహిళా అభ్యర్థులకు డ్రోన్ ట్రైనింగ్, ఈవీ మెకానిజంలో శిక్షణ అందిస్తామని అన్నారు. అర్హత, ఆసక్తి గల మహిళలా అభ్యర్థులు ఈనెల 9నుంచి 12లోగా మహిళా ప్రాంగణంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. నెల రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, **MOHD SHAKEELA BEGUM** (OLD NAME), D/O. MOHD AZEEZ KHAN, R/O. H.No. 14-1-95, SBH ROAD, PALWANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA - 507115, CHANGED MY NAME AS **MOHAMMED SHAKEELA BANU** (NEW NAME), D/O. MOHAMMED AZEEZ KHAN.
KMM -

CHANGE OF NAME

* I, **SHAIK MASOOR ALI** (OLD NAME), R/O. H.No. 20-8-83, NEW COLONY, KHAMMAM URBAN, NEAR SALON SHOP, DHAMSALAPURAM, KHAMMAM DIST, TELANGANA - 507003. CHANGED MY NAME AS **SHAIK MANSOOR ALI** (NEW NAME), S/O. SHAIK LATHIF SAHEB
KMM -

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతు ఆత్మహత్యలన్నీ..కాంగ్రెస్ హత్యలే

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రైతు వీరబాబు కుటుంబానికి పరామర్శ

రైతు వీరబాబు భార్యను ఓదార్చుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

రఘునాథపాలెం, జూన్ 6: రాష్ట్రంలో జరిగే రైతు ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ హత్యలేనని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మండిపడ్డారు. ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లాలో రైతు ఆత్మహత్యలు అధికమవుతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గంలేక, చెమటోడ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర అందక రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు పరిమిశెట్టి వీరబాబు కుటుంబాన్ని గురువారం అజయ్ పరామర్శించారు. రైతు భార్యను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువ రైతు వీరబాబు ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించడం వల్లనే వీరబాబు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని అన్నారు. పంట రుణాలను అరకొరగా మాఫీ చేయడం, మిగతా రైతులకు మాఫీ చేయకుండా చేతులెత్తేయడం వంటి కారణాలతో అప్పులు తీర్చే మార్గం లేక అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామంటూ రైతుల్లో ఆశలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తరువాత ఆ మొత్తాన్ని 12 వేలకు కుదించిందని, ఆఖరికి దానికి కూడా అందించకుండా రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ సర్కారు అమలుచేసినట్లుగానే రైతుబీమా పథకాన్ని అమలుచేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఖమ్మంలో రైతులందరితో నియోజకవర్గ స్థాయిలో ఉద్యమానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, మాజీ సర్పంచ్ గొర్రె కృష్ణ వేణి, నాయకులు గంగిరెడ్డి విజయ్‌రెడ్డి, దొంతు సత్యనారాయణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే..నాణ్యమైన విద్య

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన

'బడిబాట' కార్యక్రమంలో అధికారులు

రఘునాథపాలెం: మంచుకొండ ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోనకల్లు: ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. అందుకని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించి బడుల బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రఘునాథపాలెం మండల కేంద్రంలోని బడిబాట ర్యాలీలో హైస్కూల్ హెచ్ఎం మల్లెల వెంకటేశ్వర్లు మాట్లాడారు. సర్కారు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల దుస్తులు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అలాగే, జిల్లాలో అన్ని మండలాల్లోనూ ఆయా పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు ఇంటింటికెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్తి అవగాహన కల్పించారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

- నమస్తే నెట్‌వర్క్, జూన్ 6

ఆయిల్‌పామ్ తోటల్లో 'రైతు విజ్ఞానయాత్ర'

రఘునాథపాలెం, జూన్ 6: ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, కామేపల్లి మండలాలకు చెందిన ఆత్మ డైరెక్టర్లు, ఆయిల్‌పాం రైతులు శుక్రవారం సత్తుపల్లి, దమ్మపేట మండలాల్లోని ఆయిల్‌పామ్ తోటల్లో విజ్ఞానయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయిల్‌పాం పంటలో అధిక దిగుబడి కోసం పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి, అంతర పంటగా కోకో, పచ్చి వక్క, కొబ్బరితోటల పెంపకం గురించి సదరు రైతులకు అధికారులు మెళకువలను నేర్పించారు. అనంతరం గోద్రేజ్ ఆగ్రో వెట్ కంపెనీని రైతులు సందర్శించారు. అధికారులు కొంగర వెంకటేశ్వరరావు, నగేశ్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌లో 'బాలల సదన్' చిన్నారుల సందడి

రఘునాథపాలెం, జూన్ 6: ఖమ్మంలో ఎస్ఆర్ అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కశ్మీర్ అందాలు, జలకన్యల విన్యాసాల ఎగ్జిబిషన్‌లో ఖమ్మం బాలల సదన్ చిన్నారులు శుక్రవారం సందడి చేశారు. బాలల సదన్‌కు చెందిన 27 మంది పిల్లలను ఆటవిడుపు కోసం ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్లిన ట్లు చిల్డ్రన్స్ హోం సూపరింటెండెంట్ నవ్య తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

పెనుబల్లి, జూన్ 6: కల్లూరు మండలం పుల్లయ్యబంజర గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవాడి ఇంటి కళ నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

బడిబాటలో పాల్గొనని ఇతర శాఖల అధికారులు

జిల్లాలో ఒకటీ రెండు చోట్ల మాత్రమే హాజరు

బడిబాటలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఖమ్మం అర్బన్, జూన్ 6: బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అన్ని శాఖల అధికారులూ అందులో పాల్గొనాలని సాక్షాత్తూ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారమే ఆదేశించినా శుక్రవారం క్షేత్రస్థాయిలో ఫలితం కన్పించలేదు. ఒకటి రెండు చోట్ల మినహా మిగతా ఎక్కడా కూడా విద్యాశాఖేతర అధికారులు బడిబాట కార్యక్రమంలో కన్పించలేదు. క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలిసి బడిబాటలో పాల్గొనాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేలా కృషిచేయాలని గురువారం నాటి సమీక్షలోనూ, బడిబాటలోనూ కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కానీ శుక్రవారం ప్రారంభమైన బడిబాటలో ఆయా శాఖల అధికారులు నామమాత్రంగానే కనిపించారు. కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ఉదయం సమయాల్లో ఫ్లెక్సీలు పట్టుకుని ఫొటోలు దిగి బడిబాటను 'మమ..' అనిపించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం రూరల్ మండల బడిబాటలో డీఈవో సామినేని సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్, చింతకాని మండలం ప్రొద్దుటూరు బడిబాటలో సీఎంవో రాజశేఖర్ పాల్గొన్నారు. బక్రీద్ సందర్భంగా శనివారం ముస్లిం ఉపాధ్యాయులకు ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. మిగిలిన ఉపాధ్యాయులు బడిబాటలో పాల్గొనాలని స్పష్టం చేసింది. కాగా, కొన్ని ఉపాధ్యాయ సంఘాలు మాత్రం బడిబాటలో ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ భారతిరాణి ఖమ్మం వేణుగోపాల్‌నగర్ స్కూల్ బడిబాటలో పాల్గొన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కాగా, మరికొందరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయా గ్రామాల్లో బడిబాటలో పాల్గొంటున్నారు.

ముంపు సమయంలో మందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

ఖమ్మం రూరల్, జూన్ 6: వరద ముంపు సమయంలో బాధితులు సైతం ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని విపత్తుల నిర్మూలన స్పందన కమిటీ ఇన్‌స్పెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రాంతాల ప్రజలకు జలగంనగర్ పాఠశాలలో అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సులో ఆర్డీఓ నర్సింహరావు, డీఈవో ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ మున్నేరు ముంపు బాధితులు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు గాను ఈ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదిహేను రోజుల పాటు సాగే ఈ సదస్సులలో ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని, వారు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని వారు సూచించారు. అనంతరం ఈత రాని వారికోసం ఎలాంటి పరికరాలతో బయటపడాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో కుమార్, ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం శ్యాంసన్, ముంపు పరివాహక ప్రాంతప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధిర ఏరియా ఆసుపత్రిని సందర్శించిన డీసీహెచ్ఎస్

మధిర, జూన్ 6: మధిర ఏరియా ఆస్పత్రిని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీస్ అధికారి రాజశేఖర్ గౌడ్ శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలోని రికార్డులు, నిల్వ ఉన్న మందులు, ల్యాబ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరులో అంగన్‌వాడీ బడిబాట

సత్తుపల్లి, జూన్ 6: కల్లూరు మండలం హనుమాతండా, గన్యాతండా, చిన్యాతండా అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ బడిబాట శుక్రవారం నిర్వహించారు. కల్లూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ అమ్మమాట అంగన్‌వాడీ బడిబాట అని అన్నారు. రెండు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రేమబాయి, అచ్చమ్మ, లక్ష్మి, ఆయా చిన్న, ఆశావర్కర్లు జ్యోతి, లక్ష్మి, పాల్గొన్నారు.

శంభునిగూడెంలో..

వేంసూరు, జూన్ 6: మండలంలోని శంభునిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.భవానీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రాస వేడుక, అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఐశ్వర్య, అంగన్‌వాడీ టీచర్ రాహేలు, ఆశ కార్యకర్త పుల్లమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండలంలో అంగన్‌వాడీ బడిబాట

తిరుమలాయపాలెం, జూన్ 6: మండలంలోని జల్లేపల్లి, పిండిప్రోలులో శుక్రవారం అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. అనంతరం ప్లేకార్డులతో గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సావిత్రి, టీచర్లు గాదరి మల్సూరమ్మ, పద్మ, పిండిప్రోలు హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముస్లింలకు యోగాపై అవగాహన

పెనుబల్లి, జూన్ 6: అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శుక్రవారం పెనుబల్లి ఆయూష్ విభాగం హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్‌యాదవ్, యోగా ఇన్‌స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష మండలంలోని మసీదుల్లో ముస్లింలకు యోగాపై అవగాహన కల్పించారు. యోగామాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది భారత జీవన విధానంలో ఒక భాగమని, ముస్లిం సోదరులు నమాజ్ చేసేటప్పుడు అనేక రకాల యోగాసనాలతో నమాజ్ చేయడం జరుగుతుందన్నారు. హోమియోపతి సిబ్బంది, ఆయుర్వేద సిబ్బంది, ముస్లింలు పాల్గొన్నారు.

'మిస్ట్'లో ముగిసిన ట్రైనింగ్ ప్రోగ్రాం

సత్తుపల్లిటౌన్, జూన్ 6: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు క్యాంటర్‌క్యాడ్ విజయవాడ ఆధ్వర్యంలో మే 26 నుంచి జరిగిన ట్రైనింగ్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలమాల హరికృష్ణ తెలిపారు. విద్యార్థులకు కన్‌స్ట్రక్షన్, బిల్డింగ్ విశ్లేషణ విభాగంలో ఆధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ ద్వారా నమూనాలను గీసే విధానాలను శిక్షణ ఇచ్చారు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐక్యూసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ.రామచంద్రరావు, క్యాంటర్‌క్యాడ్ మేనేజర్ కే.నాగు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ ఎల్.సాయిఇంద్రసేనారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్: నామా

మామిళ్లగూడెం, జూన్ 6: బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లాలోని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిభావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్.. ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలన్న సందేశాన్ని ఇస్తుందని గుర్తుచేశారు.

'మిత్ర' ఆధ్వర్యంలో టెన్త్ టాపర్ల ఢిల్లీ పర్యటన

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో విద్యార్థులు, మిత్ర ఫౌండేషన్ బాధ్యుడు ప్రవీణ్

ఖమ్మం అర్బన్, జూన్ 6: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి టెన్త్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఆరుగురు విద్యార్థులు ఖమ్మానికి చెందిన శ్రీమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. అక్కడి పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్, అక్షరధామ్, ఎర్రకోట, ఇండియాగేట్, సైన్స్ మ్యూజియం తదితర ప్రదేశాలను సందర్శించారు. ఈ పర్యటనలో విద్యార్థుల ఏర్పాట్లన్నింటినీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పర్యవేక్షించినట్లు మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోనూ విద్యార్థులు ముఖాముఖి అయ్యారని, వారి నేపథ్యాన్ని వివరించారని తెలిపారు. ఫౌండేషన్ కార్యదర్శులు రంగా శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి చర్యలు

మామిళ్లగూడెం, జూన్ 6: చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడి కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ సునీల్‌దత్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పర్వదినం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని అవాంఛనీయ ఘటనలు జరగకుండా, అసౌకర్యాలు లేకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. దురుద్దేశంతో విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వందంతులను ఎవరూ నమ్మవద్దని సూచించారు. కాగా, శనివారం బక్రీద్ పండుగ ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీసులు శుక్రవారం ఖమ్మంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.

అథ్లెటిక్స్ విద్యార్థులకు అదనపు కలెక్టర్ అభినందన

అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో అదనపు కలెక్టర్, కోచ్‌లు

ఖమ్మం అర్బన్, జూన్ 6: జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపులో భాగంగా ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ క్యాంపులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు. అనంతరం అండర్-8, 10, 12 విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెడళ్లు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కోచ్‌లు గౌస్, అలీం తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పారిశుధ్య పనులు

కారేపల్లి, జూన్ 6: మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో శుక్రవారం వైద్య సిబ్బంది ఫ్రైడే -డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికెళ్లి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..